అంబులెన్స్‌లు, గిరిబజార్‌ను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర - సాలూరు : పార్వతీపురం మన్యం జిల్లాకు మంజూరైన ఐదు అంబులెన్స్‌లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శనివారం సాలూరులో ప్రారంభించారు. అంబులెన్స్ లతో పాటు గిరిజనులకు దగ్గరలో నిత్యావసర వస్తువులు అందుబాటులో తెచ్చుటకు ఏర్పాటు చేసిన గిరి బజార్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ అభిమానాలను కలిగి ఉన్నారన్నారు. గిరిజనులకు ఎటువంటి కష్ట నష్టాలు జరగకుండా అంబులెన్స్ సౌకర్యాన్ని అందజేస్తుందని అన్నారు. సంతల్లో వివిధ రకాల కల్తీ సామాగ్రి లభ్యమవుతున్నట్లు గుర్తించడం జరిగిందని వాటి భారీన గిరిజనులు పడకుండా మంచి నాణ్యమైన సరుకులు గిరిజనులకు లభించుటకు గిరి బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. గిరి బజార్లో అన్ని నిత్యవసర సామాగ్రి అందుబాటులో ఉంటుందని, సరసమైన ధరలు ఉంటాయని ఆమె చెప్పారు. గిరిజనులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండుటకు చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపడుతుందని ఆమె అన్నారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా అంబులెన్స్ లను అందించిన సంస్థకు ఆమె అభినందించారు. సాలూరు పాటు మిగిలిన ప్రాంతాల్లో అంబులెన్స్‌లు సేవలను అందిస్తా యని మంత్రి చెప్పారు. గిరి బజారులో లభ్యమయ్యే సరుకులను గిరిజనులు కొనుగోలు చేయాలని తద్వారా తమ ఆరోగ్యాలను కాపాడు కోవాలని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా గిరి బజారులో సామాగ్రిని మంత్రి సంధ్యారాణి, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు కొనుగోలు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజనులు నిత్యవసర సరుకుల కొనుగోలులో మోసాలకు గురికాకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం ప్రయో గాత్మకంగా ఒక వాహనాన్ని "గిరి బజార్" పేరున తయారుచేసింది. ఈ వాహనంలో అన్ని రకాల నిత్యావసర వస్తువులను పెట్టి దాదాపుగా రహదారులకు దూరంగా ఉన్న గ్రామాలను ముఖ్యంగా లక్ష్యంగా చేసుకొని వారానికి కనీసం 20 గ్రామాల్లో నిత్యావసర సరుకులను గిరిజనులు వద్దకు చేర్చాలని సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగింది. నాణ్యమైన సరుకులు, సరసమైన ధరలతో అందించడం వలన గిరిజనులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఐదు అంబులెన్సులలో రెండు అంబులెన్స్ లను సాలూరు ప్రాంతంలో పెట్టడం జరుగుతుంది. ఒక అంబులెన్స్ ను కురుపాం లోనూ ఇతర అంబులెన్స్ లను సీతంపేట ప్రాంతంలోనూ పెట్టి గిరిజనులకు వైద్య సేవలు అందించుటకు ఉపయోగించనున్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించడం జరుగుతుందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. శనివారం సాలూరులో ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులకు సామాగ్రిని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని, పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఎటువంటి సదుపాయాల లోపం లేకుండా చూడాలనేది ప్రభుత్వ ధ్యేయమని ఆమె చెప్పారు. త్వరలో అన్ని బాలికల ఆశ్రమం పాఠశాలలో వేడి నీరు సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం సుధారాణి, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ భాస్కరరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ ఉరిటి మహేంద్ర కుమార్, జిల్లా మహిళా శిశు సక్షేమ శాఖ అధికారి డాక్టర్ టీ కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతర్లకు ఇల్లు ఇవ్వాలని ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీలో మాట్లాడడం బాధాకరం

సీపీఐ మండల కార్యదర్శి ఇరవాడ దేముడు

విశాలాంధ్ర - కొయ్యూరు : ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడడం చూస్తే గిరిజన చట్టాలపై ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడడమేనని సిపిఐ మండల కార్యదర్శి ఇరవాడ దేముడు విమర్శించారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దేవుడు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ మైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గిరిజనుల గుండెకాయ లాంటి 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలు తెలిసిందేనని అన్నారు. ఇది ఇలా ఉండగా తొమ్మిది నెలల కూటమి పాలనలో రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అసెంబ్లీలో మాట్లాడుతూ గిరిజన ఇతరులకు పక్క గృహాలు మంజూరు చేయాలని మాట్లాడడం అవివేకమని ఆయన అన్నారు. గిరిజన చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకొని మాట్లాడాలని ఆయనే హితవు పలికారు గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే ఏ చట్టం అడ్డురాదని ప్రతి గ్రామంలో రహదారులు మంచినీటి సౌకర్యాలు కల్పించ వచ్చని ఆయన అన్నారు. గిరిజనులు గిరిజ నేతరులు అనేక సంవత్సరాలుగా అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉన్నారని అలాంటివారు మధ్య చిచ్చు పెట్టడం గిరిజనులకు బాధ కలిగించిందని ఆయన పేర్కొన్నారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే గిరిజన ప్రాంతం సస్యశ్యామలయ్యే విధంగా అభివృద్ధి చేయాలని అంతేకానీ గిరిజనులకు హాని కలిగించే విధంగా మాట్లాడడం మానుకోవాలని ఆయనే హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షులు దర్శి సతీష్, మాజీ సర్పంచ్ గుమ్మా రాంబాబు గిరిజన సమైక్య మండల అధ్యక్షులు పోట్టుకూరి దారి మల్లేశ్వరరావు మాజీ వైస్ సర్పంచ్ ఇరవాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి విజయకుమారి

విశాలాంధ్ర - కొయ్యూరు : ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యం పరిశుభ్రతపై అవగాహన కల్పించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కే విజయ కుమారి తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలతో మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని అమె తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో మలవిసర్జన చేయరాదనిఅమె సూచించారు. అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల అనారోగ్యాలు కొనితెచ్చుకున్నట్లు అవుతుందని వీటి పైన కూడా అవగాహన పెంచుకొని ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని తెలిపారు. అలాగే మండలంలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలని కార్యకర్తలకు తెలియజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - అరకులోయ : ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షాలకు హాజరయ్యే విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ పరీక్ష సామాగ్రి పంపిణీ చేసింది. అరకులోయ రవ్వలగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో శనివారం పట్టాసి ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి జగన్నాథ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి పొక్కి నారాయణ,మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, జగ్జీవన్ రావ్ శనివారం విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన క్లాంప్స్,పెన్నులు, పెన్సిల్లు, స్కేలు తదితర సామాగ్రిని అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ కె.భాస్కరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.బి. కెందు 92 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, ఏలియా, సింహాద్రి, హెచ్డబ్ల్యూఓ కె.రామూర్తి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - జి.మాడుగుల : స్థానిక రాసకొండ బాల చెల్లమ్మ ఉత్సవాలు పురస్కరించుకోని ఈ నెల 15 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ లసంగి మాలన్న తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయ పోటీలు ప్రారంభించారు. జి.మాడు గుల - పెదబయలు మండలాల సరిహద్దు ప్రాంతంలో వెలిసిన శ్రీరాసకొండ బాల చెలమ్మ ఉత్సవాలను ఈ నెల 28 నుంచి ఘనంగా నిర్వహిస్తా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిన్నెకోట ఎంపీటీసీ సభ్యుడు జి.కొండబాబు, హెచ్ఎం అప్పలకొండ, నిర్వాహకులు నాయుడు, సింహాద్రి, రమేష్, ఇతర నాయ కులు రమణబాబు, భగవాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - వీరఘట్టం : మేజర్ పంచాయతీ వీరఘట్టం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఎంపీడీవో బి వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు, సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించి నివారణ అవగాహన ర్యాలీ మానవహారాన్ని చేశారు, ఏప్రిల్ ఒకటో తేదీ నుండి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలన కొరకు వ్యాపారస్తులు మరియు ప్రజలందరూ సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డి టి రమణ మూర్తి నాయుడు, ఇంచార్జ్ కోటేశ్వరరావు మరియు మేజర్ పంచాయతీ గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బంది మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత మండలంగా బలిజిపేట

విశాలాంధ్ర - బలిజిపేట : మండలములో ప్లాస్టిక్ను చెత్తను పూర్తిగా నిషేధిస్తూ ప్లాస్టిక్ రహిత మండలముగా బలిజిపేటను తీర్చిదిద్దాలని మండల ఇంచార్జ్ ఏడి రాబర్ట్పాల్ అన్నారు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలములో అన్ని పంచాయ తీలలో గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మాన మును అమలు చేయాలన్నారు ప్లాస్టిక్ ను నిషేధిస్తూ బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని దీనికి వ్యక్తిగతముగాను మరియు స్వయం సహాయక బృందాలను వినియోగించుకో వాలన్నారు. కిరాణా షాపులు హెూటల్స్ యజ మానులు ప్లాస్టిక్ వినియోగించినట్లయితే వారికి జరిమానా విధి స్తామని తెలిపారు. వైస్ ఎంపీపీ వెలితి సాయిరాం మాట్లాడుతూ వాతావరణం కాలుష్యానికి ఆరోగ్యానికి ప్లాస్టిక్ సంచులు వినియో గము వలన ఎంత హానికరమో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమములో మండల అధికారులు ఏవో తహసీల్దార్ ఉప సర్పంచ్ కే.శ్రీనివాసరావు ఈఓపిఆర్డి ఎంపీడీవో ఎంఈఓ పంచాయితీ సెక్రటరీ ఆదిలక్ష్మి ఆశ వర్కర్లు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సుందర జిల్లా అందరి లక్ష్యం కావాలి

జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్వచ్ఛ సుందర జిల్లాగా రూపుదిద్దుకునే విధంగా అందరి లక్ష్యం కావాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా పిలుపునిచ్చారు.స్థానిక మున్సిపల్ మార్కెట్ వద్ద స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోను గౌరీశ్వరి తో కలసి ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నిషేధం అనే నినాదంతో అవగాహనా కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యానికి, ఆరోగ్యానికి ప్లాస్టిక్ సంచుల వినియోగం ఎంత హానికరమో ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్వచ్ఛ సుందర జిల్లాగా రూపొందించేలా అందరూ కృషి చేయాలని సూచించారు.ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బట్ట సంచులు, స్టీల్ బాక్స్ లు వంటివి వాడకాన్ని అలవరుచుకోవాలని అన్నారు. అందరి సహకారంతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేద్దామని అన్నారు.70 మైక్రాన్ కంటే తక్కువ గల ప్లాస్టిక్ వినియోగం చాలా ప్రమాదకరమని అన్నారు. మార్కెట్లో వస్తువుల కొనుగోలు చేసేటప్పుడు సులువుగా ఉంటుందని వాడకంతో ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి హానికరమని స్పష్టం చేశారు. శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఆయన ఆశయాన్ని సహకారం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమ లత, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, తదితరులు, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి : ఎంపీడీవో గీతాంజలి

విశాలాంధ్ర - సీతంపేట : మండలం, గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులతో, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. స్వచ్ఛ్ ఆంధ్ర మరియు స్వచ్ఛ పార్వతీపురం మన్యం జిల్లా కార్యక్రమంలో భాగంగా అందరి చేత ఈరోజు ప్రతిజ్ఞ చేయించి ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ మరియు వాడకం పైన నిషేధం విధించడం అయినదని విద్యార్థులకు అవగాహన కల్పించి తెలియజేయడ మైనది అని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని, ప్లాస్టిక్ సంచులు వాడకం మానివేయాలని కాగితపు లేదా గుడ్డ సంచులు వాడండి అని సందేశం ఇవ్వడం జరిగినది. ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణ పరిరక్షణ అంశంపై మండల స్థాయిలో పోస్టర్ ప్రదర్శన సీతంపేట 1, సచివాలయంలో ప్రారంభించడం జరిగినది. జీ టి డబ్ల్యూ ఏ జి హెచ్ ఎస్ హడ్డుబంగి ఆశ్రమ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థినులు సుస్మిత, మౌనిక చేసిన పోస్టర్కు మొదటి బహుమతి ఇవ్వడం జరిగినది. సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల పోస్టర్ కు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపివి బిడ్డిక ఆదినారాయణ, సిడిపిఓ రంగలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సత్యం, ఏపిఎం పార్వతి, ఎంజిఎన్ ఆర్ ఈ జి ఎస్ ఏపీవో సాగర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా ప్రత్యేక అధికారికి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించిన ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డా.నారాయణ భరత్ గుప్తా జిల్లాకు మొదటిసారి రావడంతో జిల్లాఎస్పీ మాధవ్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. జిల్లా గూర్చి కొంతసేపు మాట్లాడారు.

నకిలీ నిత్యవసరాల సరుకుల విక్రయాలపై అప్రమతం

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : నకిలీ నిత్య అవసరాల సరుకుల విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కోరారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన వినియోగదారుల వ్యవ హారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ సంయుక్తంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందరు స్థిరమైన జీవన శైలికి మరలన్నారు. విద్యార్థులు, యువతరం, తల్లిదండ్రులు మరియు వృద్ధులులో ఆలోచన విధానం మారాలని తెలిపారు. సంతలలో విక్రయించే నాసిరకం ఆహార పదార్థాలు, స్థానికంగా తాయారు చేసే సీతల పానీయాలు మరియు ఎఫ్ఎస్ఐ ఆమోదించని ఆహార పాకెట్స్ పై సర్వే నిర్వహించామని తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ యాక్ట్ ప్రకారం వాళ్ళ మిదా చర్యలు తీస్కోవడం జరుగుతుందిని అన్నారు. వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. వినియోగదారులకు నష్టం జరిగితే సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినియోగదారులు నష్టపోకుండా ఉండేందుకు, మోసపూరిత వ్యాపారస్తులకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో వినియోగదారుల చట్టం అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని లోతుగెడ్డ గ్రామంలో సీతారాముల ఆలయంలో నూతనంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ చింతర్ల సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి, జీసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ దైవచింతన ఉండాలన్నారు. ఆహ్వానించిన వెంటనే సహృదయంతో విచ్చేసిన జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి, బొర్రా నాగరాజు, ఎంపీపీ అనూష దేవి లతోపాటు ఇతర ప్రముఖులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ,, వర్తక సంఘం నాయకులు దుర్గా ప్రసాద్, శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాలనీల తరలింపునకు పునరావాస చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించడానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన కార్యాలయం నుండి పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి, చింతూరు ఐటిడి ఏ పి ఓ, రహదారులు భవనాలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కాలనీల్లో తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భూములు కోల్పోయిన రైతులకు సకాలంలో పరిహారం, భూములకు ప్రత్యామ్నాయ భూములు అందించడానికి తగిన భూములను గుర్తించాలని పేర్కొన్నారు. రైతులకు మెట్ట భూములు, పల్లపు భూములలో ఏది కావాలంటే అటువంటి భూములను గుర్తించి రైతులకు అందించాలని చెప్పారు. భూ సేకరణ, పునరావాస కల్పన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పునరావాస కాలనీలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి నిర్వాసితులను తరలింపుకు ప్రణాకలు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి వి. అభిషేక్, స్పెషల్ కలెక్టర్ సరళా వందనం చింతూరు ఐటిడి ఏ పిఓ అపూర్వ భరత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ - ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - మోతుగూడెం : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి నెలలో మూడో శనివారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలం మోతుగూడెం మేజర్ గ్రామపంచాయతీ లో కార్యదర్శి గుంపునపల్లి మోహన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచె గ్రామపంచాయతీ కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్యదర్శి గుంపునపల్లి మోహన్ మాట్లాడుతూ పరిసరాలను ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చెత్తకుండీలో మాత్రమే వేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, పరిశుభ్రత పాటించడం మనందరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్య క్రమంలో అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎన్ఆర్‌జిసి సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారు : ఆర్ట్స్ డైరెక్టర్ నూక సన్యాసిరావు

విశాలాంధ్ర - సీతంపేట : మహిళలు అన్ని రంగాల్లోన అభివృద్ధి సాధించాలని డాక్టర్ ఏ.భాగ్యలక్ష్మి సీనియర్ శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలస వారు తెలిపారు. ఆర్ట్స్ సంస్థ వారు నాబార్డు వారి సహకారంతో ఏర్పాటు చేసిన వన సహజ రైతు ఉత్పత్తుదారుల కంపెనీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమాలు కడగండి గ్రామంలో జరిపారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిదేమీ లేదు, ప్రతి రంగంలో కూడా మహిళలు ముందు ఉన్నారు. వ్యవసాయ రంగంలో మహిళలు కీలకంగా పనిచేస్తుంటారు, మహిళలు స్వయం ఉపాధి జీవనోపాధి కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ నేర్చుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ఆర్ట్స్ సంస్థ గత 30 సంవత్సరాలుగా ఆదివాసి ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, ఆదివాసులను చైతన్యవంతం చేయడంలో ఎంతో విజయం సాధించారని వారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూక సన్యాసిరావు డైరెక్టర్ ఆర్ట్ సంస్థ వారు మాట్లాడుతూ మహిళలు సంఘటితంగా ఎదిగి అభివృద్ధి సాధించాలని వారిలో పట్టు ధైర్యం ఎంతోఉంటుంది అని, ఈరోజు మహిళలు స్వయం శక్తి సంఘాల ఏర్పాటులో ఎంతో కీలకమని వారు సాధించిన విజయాలు ఎంతో సహాయం పొందాయని, మహిళలకు అన్ని రంగాల్లో నైపుణ్యాలు కలిగితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమరిక. పవన్, ఐ టీడీపీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచి అభివృద్ధి సాధించాలని తెలిపారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు, ఔత్సాహక పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలని, పలు అభివృద్ధి కార్యక్రమాలులో అభివృద్ధి సాధించాలని, సమాజానికి మెరుగు అయిన యువతను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సవర రాము జడ్పిటిసి ప్రతినిధి మాట్లాడుతూ వన సహజ రైతు ఉత్పత్తి కంపెనీ ద్వారా ఏర్పాటు చేసిన గజిలిలో ఏర్పాటుచేసిన కలెక్షన్స్ సెంటర్ వల్ల మంచి ఉపయోగం జరిగిందని రైతులు తమ పండిన పంటలను నిల్వ చేసుకోవడం ఎంతో ఉపయోగంగా ఉంది అని దీని సహకరించిన వన సహజ ఉత్పత్తిదాల కంపెనీకి మరియు ఆర్ట్స్ సంస్థకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కడగండి సర్పంచ్ కుమారి, గజిలి సర్పంచ్ సువార్త, ఎంపీటీసీ ఎస్ శాంతి, మహిళలు మరియు పంచాయతీ, సచివాల సిబ్బంది, ఆర్ట్ సిబ్బంది ఎఫ్ పిఓ కోఆర్డినేటర్ నూక అనూప్ .ఎల్ సందీప్ .యూత్ లీడర్స్ .మా తోట వన సహజ ఎఫ్పీసీ సీఈవో రవీంద్రనాథ్, మన్యం సహజ ఎఫ్పీ సీ సీఈవో బి. శంకర్రావు, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలో ఉంటూ బహిరంగ విమర్శలొద్దు : ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపాలో పార్టీ మండల అధ్యక్షుడుగా ఉంటూ ఆ పార్టీపై బహిరంగ విమర్శలు చేయడం తగదని ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైకాపా మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకునిగా ఉంటూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీని నడిపిస్తున్న మోరి రవి నేడు ఆ పార్టీ పార్టీ పై, ఆ పార్టీలోని నాయకులు పై బహిరంగ విమర్శలు చేయడం తగదన్నారు. మండల అధ్యక్షుడుగా పార్టీని బలోపేతం చేయవలసిన వ్యక్తే పార్టీ పై, పార్టీ నాయకుల పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్ట కరమన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికి మన్య ప్రాంతంలో వైకాపాకు గిరిజనులు అండగా నిలిచారన్నారు. పాడేరు ఎమ్మెల్యేగా మత్స్య రాస విశ్వేశ్వర రాజు ఎన్నికై తొమ్మిది నెలలే కావస్తుందని, ప్రస్తుతం అధికారంలో లేకపోవడం వలన అందరిని సమన్వయ పరచవలసిన మండల అధ్యక్షుడు ఈ విధంగా పార్టీకి వ్యతిరేకంగా బహిరంగ ప్రకటనలు చేయడం సరికాదన్నారు.గతంలో వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిని అయిన తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. పార్టీలో అంతర్గతంగా ఉన్న విభేదాలను ఈ విధంగా పత్రికల ద్వారా బహిర్గతం చేయకుండా పార్టీ పెద్దల ద్వారా సమస్యను పరిష్కరించు కోవాలని ఆయన సూచించారు. వాటిని పరిశీలించిన మీదట అధిష్టానమే తగిన న్యాయం చేస్తుంది తప్ప, పార్టీ లో మండల అధ్యక్షుని హోదాలో ఉన్న రవి ఈ విధంగా పత్రికలకు ఎక్కడం మంచి సంస్కృతి కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనివలన మిగతా పార్టీల వారికి అలుసుగా మారుతుందని, ఇది సరికాదనీ, ఏదైనా ఉంటే పార్టీ పెద్దలతో చర్చించి, ముందుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు గుమ్మలక్ష్మీపురం గ్రామంలో మహిళలతో తడి చెత్త, పొడి చెత్త క్లాప్ మిత్ర వచ్చేసరికి ఏ విధంగా వేరు చేయాలి, అలాగే ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను తెలియజేయడం జరిగింది. ప్లాస్టిక్ వాడకూడదని చెప్పడం జరిగింది. "చెత్త వెయ్యకు పాపం చేయకు" అనే

నినాదంతో మహిళలు ద్వారా ప్రతిజ్ఞ కూడా చేపించడం జరిగింది. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్, పంచాయతీ కార్యదర్శి కిషోర్ సచివాలయ సిబ్బంది ఎం.ఎస్.పి అల్లక లక్ష్మీ మరియు వార్డ్ మెంబర్ ధనకొండ శోభ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతితో ఉపాధ్యాయులపై సస్పెన్స్ వేటు

వసతి గృహ నిర్వాహకుడితో సహా మరో ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెండ్

మృతుని కుటుంబానికి రూ 3,50,000 నష్టపరిహారం చెల్లింపు

విశాలాంధ్ర - చింతపల్లి : వసతి గృహ అధికారి, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా బిడ్డ మరణించాడని తల్లి, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో ఎట్టకేలకు అధికారులు దిగి వచ్చారు. అందుకు బాధ్యులుగా వసతిగృహ అధికారి ఎం గణేశ్వరరావు సహా ఇద్దరు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు పడింది. మృతుని తల్లి, కుటుంబ సభ్యులు, గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ తదితర సంఘాల నిరసనలు, డిమాండ్ల మధ్య గిరిజన సంక్షేమ శాఖ డి డీ రజిని, స్థానిక ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి నాగ జయలక్ష్మి, స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా, సీఐ వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులైన ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, లోతుగడ్డ పంచాయతీ సర్పంచ్ సునీల్ తదితరులు నచ్చజెప్పినప్పటికీ ఆందోళనను విరమించని కుటుంబ సభ్యులు, మేడూరు గ్రామస్తులు ఎట్టకేలకు తెల్లవారుజామున మూడు గంటల వరకు ఆందోళన కార్యక్రమం చేపట్టి ఎట్టకేలకు ఉన్నతాధికారుల సూచన మేరకు ఆ పాఠశాల వసతి గృహ నిర్వాహకుడు గణేశ్వరరావు, మరో ఇద్దరు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు వేసే వరకు నిరసనను కొనసాగించిన ఆందోళనకారులు ఎట్టకేలకు వారి సస్పెన్షన్ ప్రకటనతో దిగివచ్చారు. 30 వేల రూపాయల నష్టపరిహారం డిమాండ్ చేసిన ఆందోళనకారులతో చర్చించి మూడు లక్షల 50 వేల రూపాయలు ఇచ్చేందుకు ఒప్పించడంతో మృతదేహాన్ని శవ పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

యార్లగడ్డ పదో తరగతి పరీక్షా కేంద్రంలో 164 మంది విద్యార్థులు

విశాలాంధ్ర - వై.రామవరం : మండలం లోని యార్లగడ్డ పదో తరగతి పరీక్షా కేంద్రం లో 164 మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నట్లు పరీక్షల చీఫ్ సూపరిండేంట్ చిన్నబాబు తెలిపారు. యార్లగడ్డ ఆశ్రమ బాలికల పాఠశాల నుండి 43, పనసల పాలెం ఆశ్రమ బాలుర పాఠశాల నుండి 46, దాలిపాడు ఆశ్రమ పాఠశాల నుండి 33, వై.రామవరం జడ్పీ స్కూల్ నుండి 12,తోటకూర పాలెం కేజీబీవీ నుండి 17,వెదురునగరం గిరిజన వికాస కేంద్రం నుండి 13 మంది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.అలాగే మండల ఎగువ న ఉన్న డొంక రాయి పరీక్షా కేంద్రం లో 66 మంది పరీక్షలు రాయనున్నట్లు సిబ్బంది తెలిపారు.ఈ కేంద్రం లో డొంక రాయి జడ్పీ స్కూల్ నుండి 20,ఆశ్రమ పాఠశాల నుండి 16,మంగం పాడు ఆశ్రమ పాఠశాల నుండి 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : నిషేధితమైన ప్లాస్టిక్ వస్తువులు వాడరాదని ఆర్ద బ్ల్యూఎస్ ఎఈ భరత్ చంద్ర వర్తకులను కోరారు. శనివారం మండల కేంద్రంలో వివిధ షాపులకు వెళ్లి వారి వద్ద ఉన్న పాలిథిన్ కవర్లను తీసుకొని గుడ్డ కవర్లను అందజేశారు. అంతకుముందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ ఎంపిపి బొంగు సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ప్లాస్టిక్ వాడకం మానేయాలని వాటి వలన ప్రజలకు జరిగే అనర్థాలను తెలిసేలా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వివిధ శాఖల ఎఈలు ఇతర అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఆరోగ్య కేంద్రంలో, మక్కువ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, గుళ్ళ వేణుగోపాలరావు నాయుడు సమక్షంలో టిడిపి , కార్యకర్తలు అభిమానులు సమక్షంలో ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, కేకు కట్ చేయడం జరిగినది, మక్కువ గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న రోగులకు పాలు, పళ్ళు పంపిణీ చేసి, వాళ్ళ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నరు ఈ కార్యక్రమంలో డాక్టర్ జి హరికృష్ణ టిడిపి నాయకులు డాక్టర్ మల్లేశ్వర రావు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె పై మంత్రి సంధ్యారాణి స్పందించాలి

విశాలాంధ్ర - సాలూరు : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్వంత నియోజకవర్గం సాలూరు పట్టణంలోని మున్సిపల్ పారిశుధ్య కార్మికుల గత ఆరురోజుల నుండి చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ గేదెల రామకృష్ణ మద్దతు తెలిపారు. శనివారం ఉదయం నిరసన శిబిరం వద్దకు వచ్చి కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆరు రోజులగా సమ్మె జరుగుతున్న ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పై దృష్టి సారించకపోవడం శోచనీయమన్నారు. జీతాలు సకాలంలో చెల్లించి కార్మికులను ఆదుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అందజేయడం తో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరకి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఓబీసి మన్యం జిల్లా ఛైర్మన్ వంగల దాలినాయుడు, సిఐటియు నాయకులు ఎన్వై నాయుడు,మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు రాముడు, శంకర్లతో కలసి ఇంఛార్జ్ కమీషనర్ (డిఈ) ప్రసాద్కి వినతిపత్రం అందజేశారు.

చెయ్యి చెయ్యి కలుపుదాం..పరిసరాలను పరిశుభ్ర పరుద్దాం

విశాలాంధ్ర - జీకే వీధి : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ చేపట్ట మని జీకే వీధి ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు ప్రకటనలో వెల్లడించారు. శనివారం మండల కేంద్రంలో చేయ చేయ కలుపుదాం పరిశుభ్రపరుద్దాం స్వచ్ఛ్ ఆంధ్ర గా మారుద్దాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మూడు శనివారాలకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని సెక్రటేరియట్ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు గ్రామ సభలు నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకి డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్లాస్టిక్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఇంటి వద్ద కంపోస్టు బిట్లు తయారు చేయించి వాడే విధానము తడి చెత్త పొడి చెత్త వేరు చేయడము తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి పాపారావు ఎంపీపీ బోయిన కుమారి ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది జీకే వీధి పరిధిలో పంచాయతీ వార్డు సభ్యులు వివిధ శాఖ అధికారులు కూటమి నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా మారుమూల గ్రామాలకు రోడ్లు కానరావు.. ఇంటింటికీ బియ్యం రావు

విశాలాంధ్ర - జీకే విధి : మండలంలోని గాలికొండ పంచాయితీలో స్వతంత్రం వచ్చి 76ఎల్లు గడుస్తున్నప్పడికి ఇదివరకు గాలికొండ వరకు రోడ్డు లేకపోవటం వల్ల డి ఆర్ డిపో జంపలోవ.వర కు రోడ్డు ఉండటంబట్టి డిపోపెయింట్ అక్కడ.ఇ వటం జరిగింది సలాసార్ల రైస్ కోసం మేనేజర్. తో కూడ సెప్పటం జరిగింది జంపాలోవలో టకు దింసమని ఇదివరకు ఈనెల మార్చి లో స్టాక్ దింసాడం జరిగింది ఈ రోజు జంపాలోవ డిపోలో రైస్ ఇవ్వటం జరిగింది సర్పంచ్ బుజ్జిబాబు.వీ.ఆర్.ఓ. బాలరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో మెలకువలపై శిక్షణ

విశాలాంధ్ర - సీతంపేట : మండలం వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో రేగులగూడ కొలని గిరిజన గ్రామంలో శనివారం వాతావరణ అను కూల వ్యవసాయం మరియు ఉద్యానవనాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. వాతావరణం లో ఏటువంటి మార్పులు వచ్చాయి, వాతావరణం లో మార్పులు రావటానికి గల కారణాలు ఏంటి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ ఏ పంటకి నష్టం తక్కువగా ఉంది అనేది వివరించారు. అలాగే ప్రస్తుతం కి పూర్వం కి పంటలలో ఏటువంటి మార్పులు వచ్చాయి, ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో పంటలు ఎలా పండిచుకోవాలి, రసాయనాలు వాడటం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెశారు.శిక్షణలో పులిపుట్టి పంచాయతీ పరిధిలో రెగులగూడ కొలనీ, పాతరేగులగూడ గ్రామాల నుంచి 48 మంది రైతులు పాల్గొన్నారు. శిక్షణలో వెలుగు ప్రతినిధులు బి. సంజీవ రావు(డైరెక్టర్), క్రాంతి కుమార్(ప్రాజెక్ట్ కోఆర్డినేటర్) వసంత (ఏరియా కోఆర్డినేటర్) తదితరులు పాల్గొన్నారు.

18న అరకు వారపు సంత ఆశీల వేలం పాట

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : అరకు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శుక్రవారం జరిగే సంత ఆశీల వసూలుకు ఈనెల 18న వేలంపాట నిర్వహించనున్నామని ఆ పంచాయతీ కార్యదర్శి ఎం. గుణలక్ష్మి తెలిపారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు సంత ఆశీల వేలంపాటకు తీర్మాణం చేయడం జరిగిందని చెప్పారు. వేలం పాటలో పాల్గొనే అభ్యర్థులు రూ.2 వేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 18న రెండు గంటల వరకు వేలంపాటకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.

సీతానగరంలో స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర - సీతానగరం : శనివారం సీతానగరంమండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు. స్వచఆంధ్ర కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉషారాణి, పావని, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రత్యేక అధికారికి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించిన ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డా.నారాయణ భరత్ గుప్తా జిల్లాకు మొదటిసారిరావడంతో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. జిల్లా గూర్చి కొంతసేపు మాట్లాడారు.

విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర - సీతంపేట : మండలం, పెద్దూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం పరిసరాలు పరిశుభ్రత, మన ఇల్లు- మన పాఠశాల పరిశు భ్రత పై విద్యార్థులు అవగాహన కల్పించడం జరిగిందని ఉపాధ్యా యులు ఎస్ ప్రసాద్, నెల్లి సత్యంనాయుడు తెలిపారు. నేటి విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు వనరులను కలుషితం కాకుండా కాపాడు కోవాలని ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఎంసి చైర్మన్ చిట్టమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర మిషన్లో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - సీతంపేట : స్వచ్ఛాంధ్ర లక్ష్యా సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పడాల. భూదేవి, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ను ఐటీఐ ప్రిన్సిపాల్ ఎమ్.గోపాలకృష్ణ ,వి.రఘురామ్, కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో భాగంగా సీతంపేట లోని ప్రభుత్వ ఐటిఐ అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులతో కలసి పరిసరాలు శుభ్రం చేసిన అనంతరం ఐటీఐ కాలేజ్ నుండి ఐటిడిఏ వరకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు పగడ్బందిగా ఏర్పాట్లు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు జరుగ నున్నాయని చీఫ్ సూపరిండెంట్ రాజేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని ఎం.ఆర్ నగరం, డోకిశీలలో కూడా పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ ద్వితీయ ఏడాది పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. శనివారం ముగిసిన ఇంటర్ ద్వితీయ ఏడాది పరీక్షలో 179మందిగాను. 178 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని చీవ్ సూపరిడింటెంట్ పూర్ణేశ్వరరావు తెలిపారు.

పార్వతీపురం కేంద్రంలో ట్రైబుల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - బెలగాం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి సమావేశం విజయవాడ దాసరి నాగభూషణ్ భవనం నందు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ పార్వతీపురం జిల్లా రిపోర్టును జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి కుమార్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై ఎఐఎస్ఎఫ్ అలుపెరిగిన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పార్వతీపురం జిల్లాలో ఇంతవరకు ట్రైబల్ యూనివర్సిటీ గానీ ప్రభుత్వ వైద్య కళాశాల గాని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ కానీ లేదన్నారు. తక్షణమే మంజూరు చేయాలని లేని పక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించేందుకు శాపంగా మారినటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న గిరిజన విద్యార్థుల మరణాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బహిరంగ మలవిసర్జనను నియంత్రించి గ్రామ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : సమాజంలోని ప్రజలంతా బహిరంగ మలవిసర్జనను నియ ంత్రించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర పిలుపు నిచ్చారు. మండలంలోని బాలగౌడబ గ్రామంలో ఆయన స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులుఎవరిని బహిరంగ మలవిసర్జనకు వెళ్ళనీయకుండా వారి పిల్లలు బాధ్యత పడాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా కొనసాగే అవకాశం ఉందని, అందువల్ల అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు విద్యార్థులే గృహ పరిసరాలను శు భ్రంగా ఉంచాలన్నారు. ఇలా చేస్తే ప్రజలకు దయారియా గాని మలేరియా గాని సోకకుండా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గృహాల్లోని తడి,పొడి చెత్తనువేరు చేసి ఇంటికి వస్తున్న పారిశుద్ధ కార్మికులకు అందజేసి చెత్త నుంచి సంపదను పొందేందుకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ఆయన ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - బెలగాం : ప్రపంచ గ్లకోమా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో నేత్ర వైద్య విభాగం వైద్య నిపుణులు డా. శ్యామల అధ్వర్యంలో నిర్వహించి రోగులకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నీటి కాసుల వ్యాధి పై అవగాహన సదస్సులు, స్క్రీనింగ్ పరీక్షలు, ర్యాలీలు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో ఆప్తాల్మిక్ ఆఫీసర్లు మరియు నేత్ర వైద్య సహాయకులు ద్వారా నిర్వహించి ప్రజలకు ఈ వ్యాధిపై తగు సలహాలు, సూచనలు ఇచ్చి కంటి చూపు కాపాడుకొనే భాధ్యత నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర పరీక్షలు చేసి గ్లకోమా వున్నవారిని గుర్తించి ప్రాథమిక దశలో వున్నవారికి చికిత్సలు చేసి మందులు అందించారు. తీవ్రత దశ వున్నవారికి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులకు పంపించి ఉన్నత శ్రేణి చికిత్సలు, శస్త్ర చికిత్సలతో వారి కంటిచూపును కాపాడే భాధ్యత జిల్లా అంధత్వ నివారణ సంస్థ చేపడుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో కంటి వైద్య నిపుణులు డా. వెంకటేష్ రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్టోమెట్రిస్ట్ స్వాతి, శిక్షణ పొందుతున్న నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలి



విశాలాంధ్ర - కొయ్యూరు : గ్రామాల్లో పారిశు ధ్యం పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారని పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రమణ పేర్కొన్నారు. శనివారం మండ లంలో నడింపాలెం మూడు రోడ్ల జంక్షన్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది హెల్త్ అధికారులు ఎన్ఆర్జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మలవిసర్జన గ్రామ చివర్లో చేస్తుంటారని వాటి వల్ల అనేక రోగాలు సంభవిస్తా యన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న వ్యాపార సముదాయాలు వద్దకు వెళ్లి ప్లాస్టిక్ నిషేధించడమైనదని దీనికి వ్యాపారస్తులందరూ సహకరించాలని అలాగే ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సూపర్ సర్పంచ్ పనసల రాము టిడిపి ఎస్సీ సెల్ మండల కార్యదర్శి జంపా వెంకటరమణ రమాదేవి పెసా కమిటీ సభ్యులు సింహాచలం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ను నిషేదిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర చింతపల్లి : ప్లాస్టిక్ కవర్లను నిషేధిస్తూ పర్యావరణాన్ని పరి రక్షించేందుకు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర పేరిట రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం చెత్తను తొలగిద్దాం.. క్లీన్ అండ్ గ్రీన్ పాటిద్దాం అంటూ తలపెట్టిన కార్యక్రమం చింతపల్లి మండల కేంద్రంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి యూ ఎస్ వి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో స్థానిక ఎంపీపీ కోరార అనూష దేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం, తెదేపా సీనియర్ నాయ కుడు పెదిరెడ్ల బేతాళుడు, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు దూరి రామకృష్ణ, ఐసిడిఎస్ సిడిపిఓ జివి రమణ, మండల పరిషత్ ఉద్యోగులతో కలసి నినాదాలతో కూడిన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పాడుచేసే ప్లాస్టిక్ ను నిషేధించాలని, అదే క్రమంలో క్లీన్ అండ్ గ్రీన్ అనే నినాదంతో పర్యావరణానికి ఉపయోగపడే విధంగా మొక్కలను పెంచి ప్రాణవాయువును పొందేందుకు తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపీనాయక శారద, ఎంపీటీసీ లు జర్త రూతు, గేమ్మెల సోని, ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి నాగ జయలక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణమూర్తి, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళలపై వేధింపులను అరికట్టేందుకు శక్తి టీమ్స్ కృషి

విశాలాంధ్ర - మోతుగూడెం : అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా శక్తీ టీం ప్రారంభించారు. ఈ సందర్భముగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై జరుగు తున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు మరియు మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను నియమించామన్నారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా పెడతామన్నారు. మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారన్నారు. అదనపు ఎస్పీ నోడల్ అధికారిగా ఉన్న ఈ టీమ్స్ లో ఉమెన్ ఎస్సైనేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, నలుగురు కానిస్టేబుళ్లు మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంనకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టేలా దిశానిర్దేశం చేశారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా సూచనలు చేశామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించేలా టీమ్స్ తెలియజేశామన్నారు.

ఆదివాసులపై పాలకులు మానసిక దాడులు ఆపాలి.!

విశాలాంధ్ర - జి.మాడుగుల : 5వ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసుల భూ హక్కు చట్టమైన 1/70ని నిర్వీర్యం చేయాటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకొక ప్రకటనలు చేస్తూ భారతదేశ ఆదివాసులను మానశికంగా వేదిస్తున్నారని దండకారణ్య ఉద్యోగ సమితి, కేంద్ర కమిటీ ప్రతినిధి సమరెడ్డి మాణిక్యం ఆవేదన వ్యక్తం చేసారు.ఆదివాసుల హక్కుల, చట్టాలను కాపాడుటకు ఎన్నికైన ఆదివాసీ ప్రజా ప్రతినిధులు చట్ట సభల్లో పోయి చట్టాలను నిర్వీర్యం చేసే ప్రకటనలు చేస్తున్నారని అందులో భాగంగానే మొన్న సభాపతి అయ్యన్న పాత్రుడు, నిన్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష అసెంబ్లీలో మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతకరమని విమర్శించారు. తెలంగాణాలో రాష్ట్రంలో 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు పక్కగృహాలకు ప్రభుత్వమిచ్చిన ఆదేశాలను ఆ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసిందని అన్నారు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొండిగా ఆదివాసీ భూ చట్టాలను నిర్వీర్యం చేయుటకు రోజుకొక ప్రకటన చేయిస్తున్నారని, ఇది సరికాదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వాలు చట్టాలను రక్షించాలంటే మొదటగా గిరిజనేతరా వలసలను, బినామీ వ్యవస్థను అరికట్టాల్సింది పోయి వాటికి భిన్నంగా బినామీ వ్యవస్థను, వలసవాదులను ప్రోత్సహిస్తూ గిరిజన, గిరిజనేతరుల మధ్య ప్రత్యక్షంగా, పరోక్షంగా అలజడులు

సృష్టిస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఇటీవల శాసనసభాపతి అయ్యన్న పాత్రుడు ఆదివాసీ చట్టాన్ని గౌరవించకుండా వాఖ్యాణించిన వాఖ్యలకు మన్యం ప్రజల ఆగ్రహానికి గురయ్యారు. చివరికి అయ్యన్న వాఖ్యలకు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసీ ప్రజానీకానికి క్షేమాపణ చెప్పినంత పని. అయినప్పటికీ రోజులు తిరగక ముందే ఇంకితజ్ఞానం లేకుండా రంపా ఎమ్మెల్యే మాట్లాడిన తీరు ఆదివాసుల చట్టం పట్ల, హక్కుల పట్ల ఆమెకున్న పరిజ్ఞానం, గౌరవం ఏపాటిదో అద్దంపడుతుంది. అనేక మంది మంది బిడ్డల అమరుల ఫలితంగా ఏర్పడిన చట్టం 1/70 అని ఇది మీలాంటి బూర్జువ నాయకుల పోరాడి సాదించిన చట్టం కాదని, చట్ట సభల్లో మీ ఇష్టమొచ్చినట్టు ప్రకటనలు చేయడానికి వీళ్ళేదని డీ.ఎల్.ఓ రాష్ట్ర నాయకులు కొండపల్లి కాంతరావు హెచ్చరించారు.ఏ చట్టం వలన ఎమ్మెల్యే అయ్యేరో అదే చట్టాన్ని కాలరాయటానికి ప్రయత్నిస్తున్నారంటే ఆదివాసీ ప్రజలు, మేధావులు గమనిస్తున్నారని అన్నారు.కనీసం రాజ్యాంగపర ఆదివాసీ చట్టలపై అవగాహనలేని మీరు, గౌరవంలేని మీరు లక్షలాది మంది ఆదివాసుల పక్షాన ఆ సభలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారని వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు.అమరుల పోరాటాలా ఫలితంగా ఏర్పడిన చట్టాలను నిర్వీర్యం చేయటానికి మీలాంటోళ్ళు ప్రయత్నం చేస్తే ఆదివాసి జనం మిమ్మల్ని క్షేమించరని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎవరికీ వారు దేవాలయం లాంటి శాసనసభ వేదికగా భూమి పుత్రులైన ఆదివాసీల మనోభావలను దెబ్బతీస్తున్నారని ఈ పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా జోక్యం చేసుకొని సరి చేయాల్సిన బాధ్యత అవసరం ఉన్నదని అన్నారు.ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిందేనని, ఆదివాసీ చట్టాలను గౌరవించ కుండా అవహేళన చేస్తే సహించేది లేదని, అలాంటి వారు రాజ్యాంగ వ్యతిరేక శక్తులేనని, ముమ్మాటికీ చట్ట వ్యతిరేక శక్తులేనని ఆదివాసీ ప్రజా ఆగ్రహానికి గురికాకా తప్పదని నిర్ద్వందంగా హెచ్చరిస్తున్నాం.

విశాలాంధ్ర
పేజీ : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
ఆదివారం 16, మార్చి 2025

మంగంపాడు వారపు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు

విశాలాంధ్ర - మోతుగూడెం : బొడ్డగండి పంచాయతీ డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మంగంపాడు వారపు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి. ఇటీవల కాలంలో ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో మావోయిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అల్లూరి ఆదివాసి యువజన సంఘం మరియు గిరిజన అభ్యుదయ సంఘం గిరిజన యువకులు ఈరోజు శాంతి ర్యాలీ చేపట్టారు. మావోయిస్టులు

ఎక్కడ ఉంటే అక్కడ వినాశనం విద్వంసం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

త్రాగడానికి మంచినీరు ఇవ్వరా.....?

ఖాళీ బిందెలతో ఎంపీడీఓ ఆఫీసు ముందు నిరసన

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండల కేంద్రంలో శనివారం దళితవాడ మహిళలు ఎంపిడిఓ కార్యాలయం ముందు ఈ వేసవిలో తాగడానికి గుక్కెడు మంచినీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా సిపిఎం మండల కార్యదర్శి కూరంగి సీతారాం ఆధ్వర్యంలో దళితవాడ మహిళలు ఖాళీ బిందెలతో ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి మంచినీరు సరఫరా సక్రమంగా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. మండల కేంద్రంలో నీటి సరఫరాకు 90 వేల లీటర్ల రక్షిత మంచినీటి పథకం ట్యాంకుతో పాటు నాలుగు మినీ రక్షిత మంచినీటి పథకం ట్యాంకులు పది వరకు చేతి పంపులు ఉన్నాయి కానీ తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీని ఆర్.డబ్ల్యు.ఎస్ ఎఈ భరత్ చంద్ర కలుగజేసుకొని రెండు రోజులలో దళితవాడలో నీరందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో వారు వెనతిరిగారు.

తాగునీటికై ఖాళీ బిందెలతో నిరసన

విశాలాంధ్ర - బలిజిపేట : మండలంలో తుమరాడ గ్రామంలో రెండు నెలలుగా తాగడానికి నీళ్లు లేక అల్లాడు తున్న గ్రామ ప్రజలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోఖాళీ బిందెలతో గ్రామములో ర్యాలీ సచివాలయం దగ్గర ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు యమ్మల మన్మధరావు మాట్లాడుతూ రెండు నెలల నుండి తాగడానికి మంచినీళ్లు లేక తుమరాడ గ్రామ ప్రజలు అల్లాడిపోతున్నారు ఎండాకాలం వచ్చింది తాగడానికి నీళ్లు లేక మా పిల్లలు కూడా రావడం మానేసారని చుట్టాలు బంధువులును కూడా పిలవడానికి ఇబ్బంది పడుతున్నామని ప్రజలు అన్నారు ఇచ్చిన నీరు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు ఒక బిందె రెండు బిందులకే ఇస్తున్నారు అవి కూడా రెండు నెలల నుండి రావడం లేదు ఇంటింటికి కులాయి వేస్తామని చెప్పారు ఇప్పటికి వేయలేదు నాయకులను అడిగితే చూద్దాం చేద్దాం లేండి అంటున్నారు తప్ప తాగడానికి నీళ్లు ఇవ్వడం లేదు తప్పని పరిస్థితుల్లో మంచినీళ్లు కోసం ర్యాలీగా వచ్చి సచివాలయం దగ్గర ధర్నా చేశా ధర్నా సందర్భముగా పంచాయతీ సెక్రెటరీ గారు రెండు రోజుల్లో మంచినీళ్లు సమస్య పరిష్కారం చేస్తామని చెప్పారు ఒకవేళ పరిష్కారం కాకపోతే ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని మహిళలు సిపిఎం పార్టీ హెచ్చరించింది ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత

జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంను జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించడంతో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని క్యాంపు కార్యాలయం, పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం చుట్టుపక్కల ఉన్న పరిసరాలను స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేశారు చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎస్పీతో పాటు పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐలు రాంబాబు, ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శనివారం జరిగిన పరీక్షలలో 236 మంది గైర్హాజరు : జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి మంజులవీణ

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం రసాయనశాస్త్రం, వాణిజ్యశాస్త్రంపరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లాఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి. మంజులవీణ ఒకప్రకటనలో తెలిపారు. ఈపరీక్షలకు సంబంధించి జిల్లాలో సాధారణ కోర్సుల విద్యార్థులు 129 మంది, ఒకేషనల్ విద్యార్థులు 107మంది గైర్హాజరయినట్లు తెలిపారు. తనతోపాటు జిల్లా ఎగ్జామినేషన్ కమిటీతోపాటు రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ చేసాయన్నారు.461 సీసీకెమెరాలు పర్యవేక్షణలో ఈపరీక్షలను జిల్లా ఎగ్జామినేషన్ కంట్రోల్ రూమ్, రాష్ట్ర ఎగ్జామినేషన్ కంట్రోల్ రూములు పర్యవేక్షణ చేశాయన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగలేదని తెలిపారు. సాధారణ పరీక్షలు శనివారంతో పూర్తయ్యాయని తెలిపారు. ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ సోమవారం నుండి ప్రారంభం కానున్నదని ఆమె తెలిపారు. మొదటి విడతగా సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం జరుగుతుందన్నారు. స్పాట్ వాల్యూయేషన్ కు నియమించిన సిబ్బందికి సంబంధించి ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు సంబంధిత కళాశాలలకు ఆర్డర్లు పంపించడం జరిగిందన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికై గ్రీవెన్స్ ఏర్పాట్లు

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యా లయంలో ప్రతి సోమవారము గ్రీవె న్స్ నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ జయప్ర కాష్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వు లు మేరకు ప్రజా సమస్యలు పరి ష్కారం కై గ్రీవెన్స్ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ గ్రామంలో నెలకొన్న పట్టా డివైడ్, రీ సర్వే, డబల్ ఎంట్రీ అధిక భూమి నమోదు కావడం, భూమి విస్తీర్ణం భూ సమస్యలు తదితర సమస్యలపై ఫిర్యాదులు పెట్టుకోవచ్చు అన్నారు. అంతేకా కుండా గ్రామంలో అభివృద్ధి సంబం ధించిన సమస్యలు సీసీ, డ్రైనేజీ వీధి దీపాలు, మంచినీటి సమస్య తదితర సమస్యలు కూడా దరఖా స్తు చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు ఒక సమస్యలను మండల స్థాయి అధికారులు స్వీకరించడాని కి ఉన్నత స్థాయి అధికారులకు నివే దిక ఇవ్వడం జరుగుతుందని తా ద్వారా సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టడం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. యొక్క అవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కే. కృష్ణారావు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీసా నూతన మండల కమిటీ ఎన్నిక



విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలో పెసా నూతన మండల కమిటీ ఎన్ని శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎన్నిక జరిగింది. అధ్య క్షుడుగా చప్పలి శంకర్ రావు ఉపాధ్య క్షులుగా సాగోరి అప్పలకొండ ప్రధాన కార్యదర్శి జన్ని వెంకటరమణ జాయింట్ సెక్రెటరీ చెట్టి జయరాం కుమార్, కోశాధికారి పాడి భరత్ కుమార్ ఎన్నికవ్వడం జరిగిందని పత్రిక ప్రకటన ద్వారా వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావే శంలో నూతన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో హక్కులు చట్టాలకై పోరాటానికి కృషి చేస్తామ న్నారు. జీవో నెంబర్ 3 పెసా, 1/70 చట్టాల రక్షణకై మా వంతు కృషి చేస్తామన్నారు, గిరిజన ప్రాంతంలో హక్కులు చట్టాలకై విగాతంలో కలగకుండా రక్షణకై పోరాటానికి ముందుం టామని వారు అన్నారు. మండల స్థాయిలో సమస్యలపై నూతన మండల కమిటీ కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. అధికార ప్రతినిధి సొంటేన కీర్తన, కార్యనిర్వాహక సభ్యులు కొర్ర కొండబాబు, ప్రధాన సలహాదారులు అర్మ వైకుంఠరావు, మత్స్యరాజు, నాగమణి కుమారి, అశోక్ కుమార్, మోహన్ రాజులు ఎన్నిక అయినట్లు వారు తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్ర 2025 విజయవంతం చేయాలి : ఎంపీడీవో ఉమామహేశ్వరి



విశాలాంధ్ర - కురుపాం : గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేపడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర 2025 విజయవంతం చేయాలని ఎంపీడీవో జె.ఉమా మహేశ్వరి కోరారు. శనివారం మండల పరిషత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర 2025 చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రతీఒక్కరూ పరిశరాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మండలం లోని ప్రతీపంచాయితీ పరిశుభ్రత తో ఉండేలా సచివాలయంలో సిబ్బంది క్రృషి చేయాలని కోరారు. ఎంఇఓ సత్యనారాయణ, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, సర్పంచ్ జి.సుజాత, ఈఓ పిఆర్డీ రమేష్ బాబు,వెలుగు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యం కావాలి : ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యం కావాలని జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ప్రత్యేక అధికారి కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అభివృద్ధి సాధన లక్ష్యంగా అడుగులు వేస్తుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సైతం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని చెప్పారు. 2047 నాటికి వికసిత రాష్ట్రం కావాలని ఆయన అన్నారు. ప్రతి రంగంలో అభివృద్ధి కనపడాలని ఆయన పేర్కొన్నారు. విజన్ డాక్యుమెంట్ మేరకు కనీసం 15 శాతం అభివృద్ధి సాధించాలని, అందుకు తగిన విధంగా కార్యాచరణ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ప్రాథమిక రంగాల అభివృద్ధికి అవకాశం అధికంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ భూమి, నీటి వనరులు సక్రమంగా వినియోగించుకోవడం వలన లక్ష్య సాధనకు అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా

ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన ఆదేశించారు. సంబంధిత నివేదికలను పూర్తిస్థాయిలో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛ సుందర పార్వతిపురం కార్యక్రమం ఆవిష్కృతం కావడానికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి, జిల్లా అటవీ అధికారి జిఎపి ప్రసూన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామ చంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి. చంద్రశేఖర్, జిల్లా పశు సంవర్ధక అధికారి ఎస్. మన్మథరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. తిరుపతినాయుడు, జిల్లా ఉద్యాన అధికారి బి. శ్యామల, జిల్లా సహకార అధికారి పి. శ్రీరామమూర్తి, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్. కృష్ణవేణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్. కృష్ణ, జలవనరుల శాఖ అధికారి ఆర్. అప్పలనాయుడు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్. విజయస్వరూప్ పాల్గొన్నారు.

15 లీటర్ల నాటుసారా స్వాధీనం ఇద్దరిపై కేసు నమోదు..

ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిదిలోని పలుచోట్ల జరిపిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు నుండి నూట యాభై నాటుసారా ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసామని ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కురుపాం మరియు సర్కిల్ పరిధిలో గల టిక్కబాయి గ్రామంలో శనివారం సాయంత్రం ఎక్సైజ్ సిబ్బంది జరిపిన దాడుల్లో 15 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు మండల కేంద్రంలో గల రెల్లి వీధి కి చెందిన రాయి పిల్లి అప్పారావు వద్ద నుండి (100ప్యాకెట్లు)10 లీటర్ల నాటు సార, టిక్కబాయి గ్రామానికి చెందిన పి. ప్రసాద్(50 ప్యాకెట్లు) నుండి 5 లీటర్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని నాటు సారా తయారుచేసిన, అమ్మిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జె. రాజశేఖర్ , సిబ్బంది పాల్గొన్నారు.

16న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర - పార్వతీపురం : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఎస్. కృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రశ్న విడుదల చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జయంతిని నిర్వహించడం జరుగుతుందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పశువులకు గాలి కుంటు టీకాలు

విశాలాంధ్ర - కురుపాం : ప్రతి పాడి రైతు పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి కె. శైలజ అన్నారు. మండలంలోని బియ్యాలవలస పంచాయతీ సూర్య నగరం గ్రామంలో శనివారం పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో పశువులకు వడదెబ్బ తగిలి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి పాడి రైతులకు అవగాహన కల్పించారు.గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూసెల్లోసిస్ నిరోధక టీకాలు ప్రతి గ్రామంలో వేస్తున్నామని కావున పాడి రైతుల వారి పశువులకు టీకాలు వేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

సీలేరు దుప్పులవాడ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

విశాలాంధ్ర - సీలేరు : జీకే వీధి మండలం సీలేరు దుప్పులవాడ పంచాయితీ కేంద్రాలలో సచివాలయం సిబ్బంది జెన్కో అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచడం పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం మరియు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా సీలేరు పుర వీధులలో నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.రామాలయం సెంటర్లో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారానే మనం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు.ఈకార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో పారిశుద్ధ్యం పట్ల అవగాహన పెంచడం మరియు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచడం మా లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లు శ్రీనివాస రెడ్డి రాజేంద్రప్రసాద్ ఏడిఈ అప్పల నాయుడు ఏ ఈ సురేష్ సర్పంచ్ పి.దుర్గో పంచాయితీ కార్యదర్శి పరుశరామ్ ఎంపిటిసి పిల్లా.సాంబమూర్తి కూటమి నాయకుడు చిటికెల.రాము బాలకృష్ణ వైస్ సర్పంచ్ కె.వల్లీ ప్రసాద్ దుప్పులవాడ పంచాయితీ కార్యదర్శి శివాజీ కూటమి నాయకులు టి.మన్మధరావు బి.దాసుబాబు ఎం.జగ్గారావు ఎస్.రాము అంగన్వాడీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం...

విశాలాంధ్ర - కొమరాడ : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యాన్ని పాటించి స్వచ్ఛ సమాజాన్ని ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏటీడబ్ల్యుఓ సురేష్ పిలుపునిచ్చారు. శనివారం పెదకేర్జల ఆశ్రమ పాఠశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఏ టి డబ్ల్యూ వై సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యతతో ఆరోగ్యం ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే మనం ఆరోగ్యంగా ఉంటామని, స్వచ్ఛ సమాజానికి పారిశుధ్యం తప్పనిసరని తద్వారా మంచి ఆరోగ్యం రావడం కాకుండా ఉత్పాదక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పారిశుద్ధ లోపంతో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అవగాహన లేకపోవడం కూడా ప్రధాన కారణంగా భావిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రజల జీవనశైల్లో మార్పులు అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటు చేసుకోవడం పర్యావరణానికి మంచిదని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వలన జీవరాశుల మనుగడకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం వార్డెన్ సీతారాం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : పిసా వైస్ చైర్మన్ సుంకారి ఆనంద్

విశాలాంధ్ర - అరకులోయ : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని బొండం పంచాయతీ పీసా వైస్ చైర్మన్ సుంకరి ఆనంద్ పిలుపు నిచ్చారు. మండలంలోని బొండం గ్రామంలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ స్తులందరితో పరిసరాలను పరిశుభ్ర పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగంతో మానవాళి మనుగడ ఇబ్బందుల్లో పడుతుందని అనేక రోగాల బారిన పడి అగచాట్లు పడుతున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. వారి ఆదేశాలతో ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రజలు పెద్ద ఎత్తున చేపట్టి రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎవరికి వారే పర్యవరణ పరిశుభ్రతపై అవగాహన పెంచుకొని దీన్ని ఓ సంకల్పంగా బాధ్యతగా తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య మన ఆరోగ్య భద్రత మన చేతుల్లోనే ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే మన కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొల్లూరి సుబ్బారావు, బొండం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, పలుశాఖలకు చెందిన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - దేవీపట్నం : ప్రభుత్వ ఆదేశాలుతో దేవీపట్నం మండలం ఇందుకూరు పేట వెలుగు కార్యాలయం వద్ద ఎంపీడీవో డిఎన్ రత్న కుమారి, తహసిల్దార్ కే సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ ఐ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రతి నెల మూడవ శనివారం సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కొరకు ప్లాస్టిక్ రహిత గ్రామముగా తీర్చిదిద్దడం కొరకు ప్రజలను దీనిలో భాగస్వామ్యం చేసి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని గ్రామంలో అవగాహన సదస్సు ర్యాలీ, గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దీనిలో భాగంగానే ఇందుకూరుపేట గ్రామంలో స్థానిక వెలుగు కార్యాలయం వద్ద మొక్కలు నాటి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మండల అధికారులు ఉన్నత అధికారులు సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ

కూలీలు గ్రామంలో వెలుగు కార్యాలయం నుంచి ఎంపీపీ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించి దుకాణదారులకు, ప్రజలకు అవగాహన సదస్సు ప్లాస్టిక్ నిషేధం పై ప్లాస్టిక్ వాటర్ బాటిల్ వద్దు స్టీల్ బాటిల్ ముద్దు, ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం పర్యావరణమును రక్షిద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ ఇ. ఇ. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థం భూమిలో కలవాలంటే 350 సంవత్సరాలు పైన పడుతుందని దీనివల్ల కాలుష్యం ఏర్పడి మానవ ఆరోగ్యమునకు, మనుగడకు కష్టమ వుతుందని అదేవిధంగా నోరులేని మూగజీవాలు వివిధ పదార్థాలతో వీటిని తినడం వల్ల అవి జీర్ణించుకోలేక అనారోగ్యం పాలవు తున్నాయని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ప్లాస్టిక్ బాటిల్ లో వాటర్ తాగడం మానుకోవాలని ప్రజలు ఆరోగ్యంగా జీవించాలి అంటే ప్లాస్టిక్ దూరంగా ఉంచడం మంచిదని తెలియజేశారు. చివరగా ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఆర్ ప్రశాంతి, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో వి. లక్ష్మీనారాయణ, రావు, పంచాయతీ కార్యదర్శి ఎండి రజక్, ఏపిఎం బత్తిన అప్పలకొండ, ఐసిడిఎస్ సిబ్బంది టిడిపి మండల అధ్యక్షుడు ఎం బుజ్జిబాబు మాజీ ఎంపీటీసీ ముచ్చు చిన్ని,, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి గుమ్మిడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సాలూరు : రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి పుట్టిన రోజు వేడుకలు శనివారం సాలూరు లో క్యాంప్ కార్యాలయంలో తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూటమి నేతలు, అధికారులు, ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకలలో పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భారీ ఎత్తున ఫ్లెక్సీ లు పట్టణంలో కార్యకర్తలు ఏర్పాటు చేశారు.వేగావతి నదిపై ఉన్న వంతెన వద్ద 500 అడుగుల భారీ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. అనంతరం పూలమాలలు, శాలు వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నివాసం వద్ద పెద్దఎత్తున సందడి నెలకొంది. అభిమానులు,కుటుంబ సభ్యుల సమక్ష ంలో భారీ కేక్‌ని కట్ చేశారు. మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మంత్రి సంధ్యారాణికి పూల బొకేను, జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేష్, గుళ్ల వేణుగోపాల్, పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంను శనివారం నాడు నిర్వహించారు. ఆర్డబ్ల్యూస్ ఇంజనీరింగ్ కార్యాలయంలో కార్యాల యాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఓగు ప్రభాకరరావు, డిఈ పి. ప్రభాకరరావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మక్కువ : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమములో భాగముగా,, శనివారం నాడు, సన్యాసి రాజు పురం గ్రామ పంచాయతీలో ఎంపీడీవో డిడి స్వరూప రాణి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని, గ్రామంలో అవగాహన, కల్పిస్తూ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు, అనంతరం. మొక్కలు నాటడం జరిగినది. ఎస్ డబ్ల్యు పిసి షెడ్ లో వెర్మి కొంపోస్ట్ తయారీకి ఎర్రలు ను విడుదల చేయడమైనది మరియు వాటిని పరిశీలించడం జరిగినది, ఈ కార్యక్రమంలో. ఎస్ ఆర్ పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బెల్లాన కృష్ణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి బడ్నాన్న పోలిరాజు, సచివాలయ సిబ్బంది మరియు ఎనర్జీ ఎస్ సాంకేతిక సహాయకులు ఎం తిరుపతి రావు పోల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొమిరి కృష్ణమూర్తి శుక్రవారం పార్వతీపురం పట్టణంలోని వివేక్ ట్యూషన్ సెంటర్లోని 35 మంది పదవ తరగతి పేద విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ తదితర పరీక్ష సామగ్రి అందజేశారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని కోరారు. స్వామి వివేకానంద, డా. ఎపిజె అబ్దుల్ కలాం, డా. బిఆర్ అంబేద్కర్ వంటి మహనుభావుల అడుగుజాడల్లో నడిచి దేశానికి మంచి పేరు తీసుకురావలని కోరారు. అనంతరం కృష్ణమూర్తిని ఉపాధ్యాయులు మహంతి శ్రీనివాసరావు, నర్సింహ దేవ్, విద్యార్థులు దుశ్శాలువ కప్పి సన్మానించారు.